నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12


# నేడు హాలియాకు సీఎం కేసీఆర్



- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు గులాబీ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్

5లో..



అనుములలో సీఎం సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే అభ్యర్థి భగత్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం హాలియాకు రానున్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సాగర్ నియోజకవర్గ ప్రజా ఆశ్వీరాద సభలో ప్రసంగించనున్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ముఖ్యమంత్రిని చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు పార్టీ శ్రేణులతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సభా వేదిక ఏర్పాట్లను ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్‌నాయక్, పార్టీ నాయకులు సోమవారం పర్యవేక్షించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు పరిశీలించారు.

– హాలియా, నవంబర్ 13

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎవరికి వేసిన ఓటుతో ఏం జరిగిందో ఆలోచించాలి
- కాంగ్రెస్ నాయకులకు పదవులే ఎజెండా..
- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా
- బీఆర్ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

2లో..

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరువు, కరెంటు కష్టాలు తప్పవు
- దాగులు వేయడానికి టైగర్‌ను కాదు.. మీ సేవకుడిని
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- చివ్వెంల, ఆత్మకూర్.ఎస్ మండలాల్లో విస్తృత ప్రచారం



చివ్వెంల మండలం లక్ష్మీనాయక్ తండాలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రచారానికి పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు

'సూర్యాపేట నియోజకవర్గంలో ఆరు సార్లకు పైగా ఓటు వేసిన వారున్నారు.. ఎవరికి వేసిన ఓటు ద్వారా మంచి జరిగిందో ఆలోచించాలి. కాంగ్రెస్‌కు వేసిన ఓటు రైతాంగాన్ని సర్వనాశనం చేసింది. కారు గుర్తుకు వేసిన ఓటు బీడు భూములను సస్యశ్యామలం చేసింది. అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది. మళ్లీ ఆశీర్వదిస్తే మరిన్ని పథకాలు వస్తాయి. మరింత అభివృద్ధి జరుగుతుంది.' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. చివ్వెంల, ఆత్మకూర్.ఎస్ మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగు నింపేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ నాయకులకు పదవులే ఎజెండా అయితే.. బీఆర్ఎస్‌కు ప్రజా సంక్షేమమే ఎజెండా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకట్లు, కరువు తప్పదని హెచ్చరించారు. ఆ పార్టీ నాయకులను ఊరి బయటి నుంచే తరిమేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డాగులు వేయడానికి తాను టైగర్‌ను కానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే సేవకుడిని మాత్రమేనని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.

– చివ్వెంల/ ఆత్మకూర్.ఎస్, నవంబర్ 13




చివ్వెంల మండలం మంగళితండాలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# 73 నామినేషన్ల తిరస్కరణ

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల పరిశీలన పూర్తి
- బరిలో మొత్తం 355 మంది అభ్యర్థులు

5లో..

## కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి



కోదాడ మండలం తొగర్రాయిలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు తిలకం దిద్దుతున్న మహిళలు

- మీ బిడ్డగా వస్తున్న మరో సారి ఆశీర్వదించండి
- ఇతర పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఈ జీవితం ప్రజలకే అంకితం
- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
- కోదాడ, నడిగూడెం మండలాల్లో ఎన్నికల ప్రచారం

9లో..

## 3గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. 24గంటలు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా



అడ్డగూడూరు మండలం డి.రేపాకలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

- మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు త్వరలో గోదావరి జలాలు
- బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

10లో..